క్లుప్తంగా

ఆస్తిపన్ను సకాలంలో చెల్లించండి

మున్సిపల్ మేనేజర్ నరేందర్‌రెడ్డి

తాండూరు టౌన్: ప్రజలు, వ్యాపారులు ఆస్తి పన్నులు సకాలంలో చెల్లించాలని మున్సిపల్ మేనేజర్ నరేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ సిబ్బంది పట్టణంలోని ప్రభుత్వ భవనాలకు సంబంధించిన రూ.1,15,040ల బకాయిలను వసూలు చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ.. వ్యాపార దుకాణాలు, నివాసాలకు సంబంధించిన బకాయిలు పేరుకుపోయాయని, ఇట్టి బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. చెల్లించని వారిపై చట్టరీత్యా చర్యలుంటాయని హెచ్చరించారు.

కోడ్ ముగిసిన తర్వాత నిధులు: సర్పంచ్ నాగప్ప

తాండూరు రూరల్: ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే గ్రామాభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు వస్తాయని వీర్‌శెట్టిపల్లి సర్పంచ్ నాగప్ప అన్నారు. శనివారం ఆయన ఎస్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.10లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి కృషితో గ్రామాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఈ ప్రారంభోత్సవంలో పంచాయతీ కార్యదర్శి శృతి, కాంట్రాక్టర్ శ్రీధర్‌రెడ్డి తదితరులున్నారు.

భీమ్ దీక్షను విజయవంతం చేయండి

దీక్ష చీఫ్ కన్వీనర్ దుర్గన్న



సన్నాహక సమావేశంలో పాల్గొన్న నాయకులు

పరిగి: నెల రోజుల పాటు నిర్వహించే భీమ్ దీక్షలో ప్రతీ ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని భీమ్ దీక్ష చీఫ్ కన్వీనర్ బల్గూరి దుర్గన్న సూచించారు. శనివారం ఎస్వీ గార్డెన్లో భీమ్ దీక్ష సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 15న కాన్షీరాం జయంతి నుంచి వచ్చే నెల 14 అంబేడ్కర్ జయంతి వరకు పవిత్రమాసంగా భావించి ప్రతీ ఒక్కరు భీమ్ దీక్షను నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వేరో ఇంటర్నేషనల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్నాపూర్ శ్రీనివాస్, జిల్లా కోఆర్డినేటర్ శేఖర్, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పరమేశ్, రవీందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బొడ్రాయి ఉత్సవాలకు రూ.50వేల విరాళం



విరాళం అందజేస్తున్న డీసీసీ అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి

దోమ: మండల పరిధిలోని బాస్‌పల్లి గ్రామంలో నిర్వహించే బొడ్రాయి ఉత్సవాలకు డీసీసీ అధ్యక్షుడు టి.రామ్మోహన్‌రెడ్డి రూ.50వేల విరాళం అందజేశారు. శనివారం గ్రామ మాజీ సర్పంచ్ అనంతయ్య స్థానిక నేతలతో కలసి పరిగి పట్టణంలో ఆయన నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. బొడ్రాయి ఉత్సవాలకు హాజరవ్వాలని ఆహ్వానించారు. ఈ మేరకు ఆయన విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వెంకటయ్య, మాల కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌ల ఏర్పాటు

దౌల్తాబాద్: ఈ నెల 13న నిర్వహించే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో పోలింగ్ బూత్ ఏర్పాటు చేశారు. మండల పరిధిలో మొత్తం 28 మంది ఓటర్లున్నారు. శనివారం తహసీల్దార్ కృష్ణయ్య ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ సందర్భంగా శనివారం సాయంత్రం నుంచి సోమవారం సాయంత్రం వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎస్‌ఐ రమేష్ తెలిపారు.

144 సెక్షన్ అమలు: ఎస్‌ఐ రవిగౌడ్

కొడంగల్ రూరల్: ఈ నెల 13న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మండల పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎస్‌ఐ రవిగౌడ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. సోమవారం సాయంత్రం వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుంది. ప్రజలంతా సహకరించాలని ఆయన కోరారు.

ఆలయాల పరిరక్షణకు పాటుపడాలి

కేశవనంద గురుస్వామి

కుల్కచర్ల: దేవాలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కేశవనంద గురుస్వామి అన్నారు. శనివారం మండల పరిధిలోని ఘనపూర్‌లో శివసాయి ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలయాల పరిరక్షణకు ప్రతీ ఒక్కరు పాటుపడాలన్నారు. ఆలయ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకటయ్యగౌడ్, రాములు, శ్రీనివాస్, హరికృష్ణ, రఘు, రవి, మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఏకశిలపై రామలింగేశ్వరుడు

- నేటి నుంచి పాంబండలో బ్రహ్మోత్సవాలు
- ఉగాది రోజున ముగింపు



పాంబండ ఆలయం

కుల్కచర్ల: కోరిక కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా పాంబండ రామలింగేశ్వర దేవస్థానం ప్రసిద్ధిగాంచింది. త్రేతాయుగం నాటి చరిత్ర కల్గిన అత్యంత ప్రాచీన ఆలయంగా పాంబండ ఆలయానికి గుర్తింపు ఉంది. మండలంలోని బండవెల్కిచర్ల పరిధిలోని పాంబండ దేవస్థానం అత్యంత మహిమగల దైవక్షేత్రంగా భక్తులతో కీర్తింపబడుతున్నది. అతిపెద్ద ఏకశిలాపర్వతంగా ఉన్న ఈ ఆలయంలో శివలింగాన్ని స్వయంగా శ్రీరాముడే ప్రతిష్ఠించాడని చరిత్ర. ఈ ఆయంలో రెండు పర్యాయాలు ఉత్సవాలను నిర్వహిస్తుండగా శ్రావణమాసంలో రెండు రోజులు, ఉగాది పర్వదినానికి ముందుగా 11రోజుల నుంచి బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తారు.

ఏర్పడింది ఇలా..

ఏకశిలగా ఉండే బండపై పాము మధ్య నుంచి వెళ్లడంతో శిల రెండుగా విడిపోయిందని ప్రస్తుతం ఆలయం ఉన్న శిల సర్పం ఆకారంలో ఏర్పడటంతో పాంబండగా ప్రసిద్ధి చెందింది.

ఆలయ చరిత్ర

త్రేతాయుగంలో శ్రీరాముడు రావణుడి సంహారం అనంతరం బ్రాహ్మణహత్యపాతకాన్ని నివృత్తిచేసుకునే ప్రక్రియలో భాగంగా కోటి శివలింగాలను ప్రతిష్ఠించాలని సంకల్పిస్తాడు. అందులో భాగంగానే పాంబండకు చేరుకున్న శ్రీరాముడు శివలింగాన్ని ప్రతిష్ఠించాడని పురాణాలు చెబుతున్నాయి. లింగమూర్తిని ప్రతిష్ఠించిన అనంతరం శివలింగానికి అభిషేకం నిర్వహించేందుకు నీరు అవసరం కావడంతో రాతిశిలపై తన భాణాన్ని సందించడంతో రాతిశిలలోంచి నీరుపైకి ఉబికి వచ్చి పుష్కరిణి ఏర్పడిందని చరిత్ర చెబుతోంది. గుండంలోని నీటిని ఇళ్లలో, పొలాల్లో చల్లుకోవడంతో మేలు జరుగుతుందని భక్తుల నమ్మిక. పాంబండ దేవస్థానంలో సిద్దిరామయ్య అనే భక్తుడు స్వామివారిని పూజిస్తూ ఇక్కడే జీవసమాధి అయ్యారు. ఆలయ ప్రాంగణంలో భ్రమరాంబ దేవి, ఆంజనేయ స్వామి, నవగ్రహాల ఆలయాలు ఉన్నాయి.

పాంబండకు చేరుకోవడం ఇలా..

కుల్కచర్ల మండల కేంద్రానికి పాంబండ దేవస్థానం 2 కిలోమీటర్ల దూరంలో ఉంది. హైదరాబాద్ పరిగి నుంచి వచ్చే భక్తులు మహబూబ్‌నగర్ బస్సులో కుల్కచర్లకు వచ్చి ఇక్కడ నుండి ఆలయానికి చేరుకోవచ్చు. తాండూరు నుంచి వచ్చే భక్తులు కోస్గి మీదుగా హకీంపేట్, దాదాపూర్‌ల మీదుగా పాంబండకు చేరుకోవచ్చు. మహబూబ్‌నగర్ నుంచి వచ్చే భక్తులు కుల్కచర్ల వచ్చి పాంబండకు చేరుకోవచ్చు. ప్రైవేటు వాహనాలు సైతం అందుబాటులో ఉంటాయి.

గుట్టను తొలగించరూ..!

తాండూరు రూరల్: మండల పరిధిలోని చెంగోల్ జెడ్పీహెచ్‌ఎస్ ఆవరణలో గుట్టను తొలగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. గ్రామ శివారులోని ప్రభుత్వ భూమి వద్ద గతంలో ఉన్నత పాఠశాలను నిర్మించారు. అయితే పాఠశాల ఆవరణలో ఓ గుట్ట ఉంది. కొంత మంది యువకులు డబ్బులు పోగుచేసుకుని జేసీబీ సాయంతో గుట్టను తొలగించారు. ఇంకా సగం గుట్ట అలానే ఉంది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి గుట్టను పూర్తిగా తొలగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



చెంగోల్ జెడ్పీహెచ్‌ఎస్ ఆవరణలోని గుట్ట

వైభవంగా వార్షిక బ్రహ్మోత్సవాలు



సాయిబాబా శోభాయాత్ర

పరిగి: పట్టణంలో షిరిడి సాయిబాబా ధ్యాన మందిరం 19వ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఉత్సవాల సందర్భంగా మహిళల కోలాటం, ఆట పాటలతో పురవీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయల కమిటీ చైర్మన్ మాట్లాడుతూ.. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ బ్రహ్మోత్సాలను భక్తులు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నారాయణరావు పంతులు, కృష్ణ, లక్ష్మారెడ్డి, ఆంజనేయులు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెన్నకేశవరెడ్డి గెలుపు తథ్యం

పీఆర్టీయూ మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి



యాలాల: ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న శ్రీధర్‌రెడ్డి

యాలాల: సీపీఎస్ ఉపాధ్యాయుల మద్దతుతో పీఆర్టీయూ టీఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డి గెలుపు తథ్యమని ఆ సంఘం యాలాల అధ్యక్షుడు ఇందోలు శ్రీధర్‌రెడ్డి అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారం చివరి రోజు కావడంతో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులను కలిసి ఓటరు స్లిప్పులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ అభ్యర్థి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల సీపీఎస్ ఉపాధ్యాయులు ఎన్నికల్లో కీలకపాత్ర పోషిస్తుండగా, వారి మద్దతు చెన్నకేశవరెడ్డికే అని బహిరంగంగా తెలపడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాలకు హెచ్‌ఆర్‌ఏ, మహిళలకు 5 ప్రత్యేక సెలవులు, 90 రోజుల చైల్డ్ కేర్ సెలవులు, నోషనల్ ఇంక్రిమెంట్లు, రాజకీయ ఒత్తిళ్లు లేని పారదర్శక బదిలీలు, ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎం పోస్టుల మంజూరి, ఫిజికల్ సైన్స్, ఇంగ్లీషు స్కూల్ అసిస్టెంట్ 30శాతం పీఆర్సీ సాధన, 61 సంవత్సరాలకు ఉద్యోగ విరమణ పెంపు, సీపీఎస్ ఉద్యోగులకు డెత్ గ్రాట్యూటీ, ఫ్యామిలీ పెన్షన్ వర్తింపు లాంటి సమస్యలను పోరాడి సాధించిందన్నారు. ఎమ్మెల్సీగా పీఆర్టీయూ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డి గెలుపు తథ్యమని అన్నారు.కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంకట్‌రాంరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి యాదయ్యగౌడ్ తదితరులు ఉన్నారు.

ఆలయాల అభివృద్ధికి సహకారం

పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి

కుల్కచర్ల: పాఠశాలల అభ్యున్నతికి, ఆలయాల అభివృద్ధికి నిరంతరం సహకరిస్తానని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని సాల్వీడు గ్రామంలో బొడ్రాయి, ఆంజనేయ ఆలయంలోని ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన ఉత్సవాలకు శనివారం ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు ఆధ్యాత్మిక భావన పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం ఆంజనేయ స్వామి ఆలయాభివృద్ధికి రూ.50వేల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సత్యహరిశ్చంద్ర, జెడ్పీటీసీ సభ్యుడు రాందాస్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ హరికృష్ణ, రైతు బంధు అధ్యక్షుడు రాజు, సర్పంచ్ బాలయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, డైరక్టర్ కొండయ్య, నాయకులు సుధాకర్ రెడ్డి, సుధాకర్, జోగు వెంకటయ్య, మాలె కృష్ణయ్య, ప్రభాకర్, వెంకటనర్సింలు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలతో ప్రతిష్ఠాపనోత్సవం

పూడూరు: మండల పరిధిలోని మిట్టకంకల్ గ్రామంలో శనివారం హనుమాన్, నవగ్రహాలు, బొడ్రాయి, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనోత్సవాలు నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారు జామున యంత్రప్రతిష్ఠ చేసి సామూహిక హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు కడుమూరు ఆనందం, జెడ్పీటీసీ సభ్యురాలు మేఘమాల, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు అనంత్‌రెడ్డి, సర్పంచ్ శ్యాంకుమార్, ఉప సర్పంచ్ బేరి రాంచందర్‌యాదవ్‌సర్పంచ్ శ్యాం కుమార్, ఉప సర్పంచ్ రాంచందర్‌యాదవ్, ఉత్సవ కమిటీ సభ్యులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

తండాల్లో జోరుగా జోడో యాత్ర



కొడంగల్: తండావాసులతో మాట్లాడుతున్న మహ్మద్ యూసుఫ్

కొడంగల్: మండల పరిధిలోని బోనమ్మ తండా, భీమిలి తండా, బోయిపల్లి తండా, పల్గురాళ్ల తండాల్లో కాంగ్రెస్ నాయకులు శనివారం హాత్ సే హాత్ జోడో యాత్ర నిర్వహించారు. పీసీసీ సభ్యుడు మహ్మద్ యూసూఫ్, మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఆనంద్‌రెడ్డి, కౌన్సిలర్ శంకర్‌నాయక్ మైనార్టీ నాయకులు ఆసీఫ్‌ఖాన్, గిరిజన సంఘం నాయకులు తార్యానాయక్, తండాల్లో పర్యటించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. కొడంగల్ నియోజకవర్గంలో రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి పనులను తండావాసులకు వివరించారు. ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి తమ వంతు సహకారం అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో వెంకటప్ప, అంబయ్య గౌడ్ పాల్గొన్నారు.

మదన్‌పల్లిలో ఇంటింటి ప్రచారం

బొంరాస్‌పేట: మండల పరిధిలోని మదన్‌పల్లిలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా శనివారం కాంగ్రెస్ మండల నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అభివృద్ధి పథకాలు, ఆదర్శ పాలనను ప్రజలకు వివరించారు. బీఆర్‌ఎస్ చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాయకుడు నర్సింలు గౌడ్, వెంకట్రాములు గౌడ్, రాజేశ్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి, మల్లేశ్, రాములు, సర్పంచ్ నర్సింలు, ఉపసర్పంచ్ యాదయ్య తదితరులున్నారు.

వీఆర్‌ఏల సమస్యలపై స్పందించాలి

వీఆర్‌ఏ హక్కుల సాధన సమితి కో కన్వీనర్ సరోజ

అనంతగిరి: వీఆర్‌ఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వీఆర్‌ఏ హక్కుల సాధన సమితి కో కన్వీనర్ సరోజ శనివారం ఒక ప్రకటనలో కోరారు. మునుగోడు ఎన్నికల పేరుతో సమ్మెను విరమింప చేశారని, నాలుగు నెలలైనా ఇప్పటివరకు సమస్యలు పరిష్కారం కాలేవన్నారు. మనుగోడు నుంచి ప్రారంభమైన పాదయాత్ర ఆదివారం యాదగిరిగుట్టకు చేరుకుంటుందని అక్కడ జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆమె తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం వీఆర్‌ఏల సమస్యలపై స్పందించాలన్నారు.

నిరుపేద పిల్లలను ఆదుకుంటాం

కాంట్రాక్టర్ దస్తయ్య

దోమ: గ్రామాల్లో తల్లిదండ్రులను కోల్పోయిన నిరుపేద పిల్లలకు తనవంతు సహాయ సహకారాలను అందించి ఆదుకుంటామని కాంట్రాక్టర్ దస్తయ్య అన్నారు. మండల పరిధిలోని గొడుగోనిపల్లి గ్రామంలో గ్రామానికి చెందిన తిమ్మనిచిన్న మొగులయ్య, ప్రియాంకలకు స్రవంతి(4), శివకుమార్(5) ఇద్దరు సంతానం. అయితే ప్రియాంక ఆరేళ్ల క్రితమే ఆనారోగ్యంతో మృతి చెందింది. మొగులయ్య మద్యానికి బానిసై పిల్లల పట్టించుకోకపోవడంతో తండ్రి తిమ్మని బుడ్డ రామయ్య(86) చూసుకునేవాడు. అతను రెండు నెలల క్రితం మృతి చెందడంతో పిల్లల పరిస్థితి దయనీయంగా మారింది. దీంతో గ్రామ సర్పంచ్ అమృత ద్వారా విషయం తెలుసుకున్న కాంట్రాక్టర్ దస్తయ్య శనివారం వారి నివాసానికి వెళ్లి పిల్లలకు బట్టలు, 25 కేజీల బియ్యం, కొంతమేర ఆర్థిక సహాయం అందించారు. పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చిన తాను అండగా నిలుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



నిరుపేద పిల్లలకు బట్టలు అందజేస్తున్న కాంట్రాక్టర్ దస్తయ్య

'బండి' క్షమాపణ చెప్పాలి

జెడ్పీ వైస్ చైర్మన్ విజయ్‌కుమార్

అనంతగిరి: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎంపీ బండిసంజయ్ ఎమ్మెల్సీ కవితకు క్షమాపనలు చెప్పాలని బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీ వైస్‌చైర్మన్ విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో శనివారం వికారాబాద్‌లోని ఎన్టీఆర్ చౌరస్తాలో బండిసంజయ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ శేఖర్‌రెడ్డి, నాయకులు భక్తవత్సలం, సురేశ్, దీపు, రవిశంకర్, సుభాన్‌రెడ్డి, సుభాశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆయన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం: గోపాల్‌గౌడ్

దోమ: ఎమ్మెల్సీ కవితపై ఈడీ నోటీసుల విచారణ నేపథ్యంలో బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను తాము ఖండిస్తున్నామని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గోపాల్‌గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో ఆయా గ్రామాల బీఆర్‌ఎస్ నేతలు నిరసన చేపట్టి బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు వెళ్లి బండిపై ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్సీ కవితపై చేసిన వాఖ్యలను వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నేతలు బండి సాయిలు, నారాయణ, మైను, నరేశ్, శ్రావణ్ కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనుచిత వాఖ్యలు సరికాదు

పరిగి: ఎమ్మెల్సీ కవితపై బీజేపీ నేత బండి సంజయ్ అనుచిత వాఖ్యలు చేయడం సరికాదని బీఆర్‌ఎస్ నాయకులు అన్నారు. ఈ మేరకు శనివారం వారు పరిగి బస్టాండ్ ఎదుట బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేసిశారు. అనంతరం పలువురు బీఆర్‌ఎస్ నాయకులు మాట్లాడుతూ.. మహిళా నాయకురాలును అనుచిత వాఖ్యలు చేసిన బండి సంజయ్‌పై పోలీసులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్ కవితకు క్షమాపనలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరవింద్‌రావు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, మండల అధ్యక్షుడు ఆంజనేయులు, పట్టణ అధ్యక్షుడు సంతోశ్, తదితరులు పాల్గొన్నారు.

తాండూర్-హైదరాబాద్ రహదారిపై నిరసన

ధారూరు: ఎమ్మెల్సీ కవితపై అనుచిత వాఖ్యలు బీజేపీ రాష్ట అధ్యక్షుడు బండి సంజయ్ క్షమాపన చెప్పాలని బీఆర్‌ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు పార్టీ ఆధ్వర్యంలో తాండూర్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. అనంతరం దిష్టిబొమ్మను దహనం చేశారు. ధారూరు పీఎస్‌లో ఆయనపై ఫిర్యాదు చేశారు. బీఆర్‌ఎస్ నాయకుల ఫిర్యాదు మేరకు జీడీ ఎంట్రీ చేశామని పై అధికారుల ఆదేశానుసారం వ్యవహరించాల్సి ఉంటుందని ఎస్‌ఐ సంతోష్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాజునాయక్, మాజీ మండల అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ అంజయ్య, మాజీ చైర్మన్ కావలి అంజయ్య, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ వెంకటయ్య, పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, ధారూరు సర్పంచ్ చంద్రమౌలి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనారాయణపూర్ చౌరస్తాలో..

యాలాల: ఎమ్మెల్సీ కవిత పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ బహిరంగంగా క్షమాపణ కోరాలని యాలాల ఎంపీపీ బాలేశ్వర్‌గుప్తా, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఆదేశాల మేరకు లక్ష్మీనారాయణపూర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎమ్మెల్సీ కవిత పట్ల మహిళ అనే గౌరవం లేకుండా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడిన మాటలు హేయమైనదిగా వర్ణించారు. బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ పెద్దల కోసం పనిచేస్తుందని, రానున్న రోజుల్లో బీజేపీకి తగిన బుద్ధి తప్పదని హెచ్చరించారు. అనంతరం బండి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రమేష్, జిల్లా కోఆప్షన్ సభ్యుల సంఘం అధ్యక్షుడు అక్బర్‌బాబా, సర్పంచ్‌లు మధుసూదన్‌రెడ్డి, పటేల్‌రెడ్డి, నాయకులు.తదితరులు ఉన్నారు.



అనంతగిరి: ఎన్టీఆర్ చౌరస్తాలో బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం



పరిగి: బస్టాండ్ ఎదుట..



ధారూరు: పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

పనుల పరిశీలన

కొడంగల్ రూరల్: మండల పరిధిలోని అన్నారం గ్రామంలో శనివారం ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పర్యటించారు. ఈక సందర్భంగా రూ.10లక్షల ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామంలో వేసిన సీసీ రోడ్లను పరిశీలించారు. ఆయన వెంట సర్పంచ్ అనితా పకీరప్ప, కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్, సర్పంచ్‌లు పకీరప్ప, సయ్యద్ అంజద్, నాయకులు సాయిలు, దత్తురెడ్డి, సత్యనారాయణరెడ్డి, నారాయణ, నర్సింలు, ఆశప్ప, శ్రీను, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

విజయ్‌కుమార్‌ను మండలికి పంపిద్దాం

భాషోపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరీశంకర్

వికారాబాద్ అర్బన్: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో డాక్టర్ విజయ్ కుమార్‌ను గెలిపించాలని రాష్ట్ర భాషోపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరీశంకర్‌రావు పిలుపునిచ్చారు. శనివారం వికారాబాద్‌లో రాష్ట్ర భాషోపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విజయ్‌కుమార్ గెలుపుతో ఉపాధ్యాయులకు మేలు చేకూరుతుందన్నారు. విద్యాశాఖపై అనుభవం ఉన్న వ్యక్తిని మండలికి పంపాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. డాక్టర్ విజయ్ కుమార్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రాజ్‌కుమార్, బషీర్, రాజ్‌గోపాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.